

సోమవారం 15-12-2025 | పేజీలు: 16


## పారిగావ్ గ్రామ సర్పంచ్‌గాచన్కాపురే రాజక్క ఘన విజయం

**డిసెంబర్ 14,సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని పారిగావ్ గ్రామపంచాయతీ బిజెపి బలపరిచిన అభ్యర్థిగా చన్కపురే రాజక్క సర్పంచ్ గా ఘనవియం పొందారు.చౌదరి కమలా బాయి కు 172 ఓట్లు రాగా, రాజక్క కు 292 ఓట్ల సమీప ప్రత్యర్థి అభ్యర్థి చౌదరి కమలా బాయి పై 120 ఓట్ల మెజార్టీతో చన్కాపురే రాజక్క ఘనవిజయం సాధించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ గెలుపు ప్రజా గెలుపు అని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి సిద్ధముగా ఉన్నానని అన్నారు. గ్రామ ప్రజలకు రుణపడి ఉన్నానని,వారి ఆశీర్వాదంతో గెలిచానని,అన్నారు. నాపై విశ్వాసంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని సమస్యలను పరిష్కరించు కుంటూ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ముందు ఉంటానని అన్నారు. గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు

- రెండవ విడతలు కోడ్ ఉల్లం ఘనలో 27 కేసులు నమోదు
- మద్యం పంచుతూ, ప్రచారం చేస్తూ, విధుల నిర్వహణ కు అడ్డుపడుతూ, 100 మీటర్ల లోపు గుమ్మి గుడి ఉంటూ ఉన్న 66 మంది పై కేసులు
- భీంపూర్ 1, రూరల్ 8, మావ లా 2, తాంసి 3, బేల 4, జైనథ్ లో 9 కేసులు నమోదు
- ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని కచ్చితంగా పా టించాలని
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్,14, (ప్రజా జ్యోతి)




రెండవ విడత గ్రామపంచా యతీ ఎన్నికల సందర్భంలో జిల్లా లోని ఎనిమిది మండలా లలో ని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహిస్తున్న గ్రామపంచాయ తీ ఎన్నికలలో ఇప్పటివరకు 27 కేసులు నమోదు చేయబ డ్డాయని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల విధులను నిర్వహి స్తున్న పోలీసుల కు అడ్డుపడి న, ఎన్నికల నియమావళిని ఉ ల్లంఘించిన, మద్యం పంచు తూ, ఆహార పదార్థాలు పంచు తూ, బహుమతులు పంచు తూ, ఎన్నికల సమయం పూర్త యిన తర్వాత ప్రచారం చేస్తూ ఉన్నటువంటి సందర్భాలలో

మిగతా 8లో

## మంచిర్యాల జిల్లాలో ఏడు మండలాల్లో ఓటింగ్ శాతం 84.59

- నీల్వాయి ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత
- పోలింగు సరళిని పరిశీలించిన ఎన్నికల ధికారి కుమార్ దీపక్

6లో



## ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత పంచాయతీ ఎన్నికలు










# ఆధ్యాత్మిక అమృత వాహిని 30 వేల ఫలితాన్నిచ్చే ఒకే ప్రదక్షిణం – చండ ప్రదక్షిణం

**మామడ డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి):** శివాలయంలో ఉత్తమోత్తమమైన ప్రదక్షిణం ' చండ ప్రదక్షిణం . శివునికి ప్రదక్షిణం చేసేటప్పుడు సోమసూత్రం దాటకూడదు. అలా చేసి ఏ ప్రదక్షిణమైనా, ఒకటే లెక్క కిందకు వస్తుంది. అలా కాకుండా, 'చండ ప్రదక్షిణం' ఒక్కసారి చేసినా సరే, 30 వేల సార్లు ప్రదక్షిణ చేసిన ఫలం లభిస్తుంది. ఆ 'చండ ప్రదక్షిణం' ఎలా చేయాలో శైవాగమ గ్రంథాల్లో ఇలా చెప్పారు

చండ స్థానే తు సంకల్ప్య ఎ వృషభా దౌ ప్రదక్షిణమ్ ?
వృషం చండం వృషం చైవ ఎ సోమసూత్రం పునర్వృషం ?
చండం చ సోమసూత్రం చ ఎ పునశ్చందం పునర్వృషం ?
నవ ప్రదక్షిణోపేతం ఎ యః కుర్యాచ్ఛ ప్రదక్షిణమ్ ?
త్రింశత్ సహస్ర సంఖ్యాక ఎ ప్రదక్షిణ ఫలం లభేత్ ?

**శివాలయంలో 'చండ ప్రదక్షిణ' చేయాలంటే...**

1. మొదట శివాలయంలోని చండీశ్వరుని వద్ద సంకల్పించి, ప్రదక్షిణ ప్రారంభించాలి. (శివాలయంలో శివునికి అభిషేకం చేసిన గర్భగుడిలో నుంచి బయటకు ధారగా వచ్చే సోమసూత్రం దగ్గర సాధారణంగా చండీశ్వరుడి విగ్రహం ఉంటుంది. ఒకవేళ చండీశ్వరుడు లేకపోయినా, సోమసూత్ర స్థానాన్నే చండీశ్వర స్థానంగా గుర్తించాలి). అక్కడ మొదలు పెట్టి, సవ్యదిశలో ధ్వజస్తంభం వద్ద ఉండే వృషభం (నందీశ్వరుడి) వద్దకు రావాలి.
2. అక్కడ నుంచి సవ్యదిశలోనే చండీశ్వరుని వద్దకు వెళ్ళాలి.
3. అప్పుడిక చండీశ్వరుని వద్ద నుంచి వెనక్కి తిరిగి, అపసవ్య దిశలో ప్రదక్షిణ ప్రారంభించి, మళ్ళీ ధ్వజస్తంభం దగ్గరుండే వృషభం దగ్గరకు వెళ్ళాలి.
4. వృషభం దగ్గర నుంచి అపసవ్యదిశలోనే చండీశ్వరుని దాకా పయనించాలి.
5. దాంతో, ఆలయాన్ని రెండు సార్లు చుట్టి వచ్చినట్లయింది. ఆ పైన మళ్ళీ మొదటిసారిలానే, సోమసూత్రం నుంచి సవ్యదిశలో ప్రదక్షిణ చేస్తూ, ధ్వజస్తంభం దగ్గరున్న
6. వృషభం వద్ద నుంచి చండీశ్వరుని దాకా ప్రదక్షిణ చేయాలి.
7. అప్పుడిక మళ్ళీ చండీశ్వరుని దగ్గర నుంచి అపసవ్య దిశలో ప్రదక్షిణ ప్రారంభించి, మళ్ళీ ధ్వజస్తంభం వద్దనున్న వృషభం దగ్గరకు వెళ్ళాలి.
8. వృషభం వద్ద నుంచి అపసవ్యదిశలోనే ప్రదక్షిణ చేస్తూ, చండీశ్వరుని దాకా పయనించాలి.
9. అక్కడ చండీశ్వరుని దర్శించి, నమస్కరించి, ఆయన




దగ్గర నుంచి సవ్యదిశలో ధ్వజస్తంభం వద్దనున్న వృషభం దగ్గరకు రావాలి.

ఇలా ఈ తొమ్మిది పనులూ చేస్తే, అప్పుడది ఒక 'చండ ప్రదక్షిణం' కింద లెక్క (మరింత వివరంగా అర్థం కావడానికి పక్కన ఇచ్చిన రేఖా చిత్రం చూడండి) ఒక చండ ప్రదక్షిణంలో మొత్తం 9 ప్రదక్షిణలు ఇమిడి ఉన్నాయి. ఇలా ఒక 'చండ ప్రదక్షిణం' చేస్తే, శివుడికి 30 వేల ప్రదక్షిణలు చేసినంత పుణ్యం దక్కుతుంది. ఇలా ప్రదక్షిణం చేయడం పూర్తయ్యాక, ధ్వజస్తంభం ఎడమ పక్క నుంచి శివాలయంలోకి వెళ్ళి. శివుణ్ణి దర్శించాలి. నందికి ఏ పక్క నుంచి గుడి లోపలకు వెళతామో, ఆ పక్క నుంచి మాత్రమే వెనుకకు రావాలి. అంతేకానీ, శివలింగం, నందీశ్వరుల మధ్య నుంచి రాకూడదు. అలా వస్తే, పుణ్యం రాకపోగా, పూర్వజన్మ పుణ్యం కూడా పోతుంది. శివాలయంలో నందీశ్వరుణ్ణి ప్రార్థించిన తరువాతే స్వామి వారిని దర్శించడానికి వెళ్ళాలి. నందీశ్వరుని అనుమతి లేనిదే శివపూజ చేయకూడదు.

## కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజక వర్గం ఇన్చార్జ్ ని కలిసిన నూత న సిరికొండ పంచాయితీ పాలకవర్గం

**సిరికొండ, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజక వర్గ ఇంచార్జి ఆడే గజేందర్ ని నూతన సిరికొండ గ్రామపంచా యతీ పాలకవర్గం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశా రు. నూతన సర్పంచ్ గా గెలిచి న సిరికొండ సర్పంచ్ బొడ్డు ద త్తాత్రి, ఉప సర్పంచ్ తోకల రా జు, మాజి జడ్పీటీసీ సభ్యుడు కుంరం చంద్ర కళ-రఘురామ్, పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్ లతో పాటు వార్డు స భ్యులు షేక్ ఇమామ్, కస్బె రా మారావు, బియ్యాల రాజేశ్వర్, గొర్బండ్ సందీప్,షేక్ అన్సర్ బీ ముక్రం లు గజేందర్ ను కలిసి న వారిలో ఉన్నారు. ఈ సంద ర్భంగా ఆడే గజేందర్ నూతనం గా ఎన్నికైన సర్పంచ్, ఉప స ర్పంచ్ లను, వార్డ్ సభ్యులని శాలువాలతో ఘణంగా సన్మా నించారు. ఈ సందర్భంగా గ్రా మ సమస్యల పై చర్చించి అభి వృద్ధి లో సిరికొండ ను ముందు కు తీసుక వెళ్లడం, ఇందిరమ్మ ఇళ్లు కోసం ఎక్కువ కృషి చే ద్దాం అని అన్నారు. ఈ కార్య క్రమంలో పలువురు పార్టీ నా యకులు, పటేల్ లు, కార్యా కర్తలుగ్రామస్తులు పాల్గొన్నారు.





## డి 28 కాల్వపనులను పరిశీలించిన కొత్త సర్పంచ్ మల్లేష్ యాదవ్

**ఖానాపూర్ డిసెంబర్ 14( ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలోని సింగాపూర్ సమీపంలో 35 లక్షలతో జరుగుతున్న డి28 కాలువ, అండర్ టన్నెల్ పనులను రాజూరా గ్రామ నూతన సర్పంచ్ చేగంటి మల్లేష్ యాదవ్ ఆదివారం పరిశీలించారు ఈ కాలువ తో రాజూరా, సింగపూర్, మందపెల్లి, పెంబి తదితర గ్రామాల పంట భూములకు సాగునీరు సౌకర్యం కలుగుతుందని రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు నిరటి చిలుకలయ్య, గాజర్ల భూమన్న, దావుల ముత్యం, లింగాల అంజన్న, కోమురేష్ లు ఉన్నారు పనులు నాణ్యతగా నిర్మించాలని సర్పంచ్ యాదవ్ కోరారు

## విద్యామందిర్ క్లాసెస్ స్కాలర్‌షిప్ టెస్ట్-2025 బ్రోచర్ ఆవిష్కరణ

**బోథ్: డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రతిష్టాత్మకంగా ఐఐటీ, జేఈఈ, నీట్ ఫౌండేషన్ కోచింగ్ రంగంలో దేశవ్యాప్తంగా విశ్వాసం, నైపుణ్యం, ఫలితాల పరంగా ప్రత్యేక గుర్తింపు పొందిన విద్యామందిర్ క్లాసెస్ తాజాగా హైదరాబాద్‌లో తన కొత్త కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా వీఎంసీ స్కాలర్‌షిప్ టెస్ట్ డిసెంబర్ 20, 2025న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ బౌచర్ ను శనివారం ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ విద్యామందిర్ వంటి సంస్థలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు చక్కటి అవకాశం కల్పిస్తున్నాయని, తెలంగాణ విద్యార్థులు జాతీయస్థాయిలో మరింత మెరుగైన ఫలితాలు సాధించడానికి వీఎంసీ కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం వీఎంసీ జనరల్ మేనేజర్ కోమాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 40 ఏళ్ల విశిష్ట ప్రయాణంలో వేలాదిమంది విద్యార్థులకు ఐఐటీ నీట్ లు, ప్రముఖ మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పిస్తూ దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మక సంస్థగా ఎదిగిన వీఎంసి ఇప్పుడు హైదరాబాద్‌లో మాధాపూర్, సుచిత్ర కేంద్రాల ద్వారా విద్యార్థులకు అత్యున్నత శిక్షణను అందించేందుకు ముందుకొచ్చిందని తెలిపారు. విద్యార్థులు తక్కువ వ్యయంతో అత్యుత్తమ కోచింగ్ పొందే లక్ష్యంతోనే స్కాలర్‌షిప్ టెస్ట్ ఏర్పాటు చేశామని, హైదరాబాద్‌లో మరింత ఆధునిక తరగతి గదులు, నిపుణులైన అధ్యాపకులు, సాంకేతిక సబ్జెక్ట్‌లలో ప్రత్యేక శిక్షణను అందించనున్నామన్నారు స్కాలర్షిప్ టెస్ట్ లో టాప్ 10 మంది విద్యార్థులకు 100% స్కాలర్‌షిప్ టాప్ 11%-%20 ర్యాంకులకు 80% స్కాలర్‌షిప్, టాప్ 21%-%40 ర్యాంకులకు 60% స్కాలర్‌షిప్,టాప్ 41%-%100 ర్యాంకులకు 40% స్కాలర్‌షిప్ రాయితీ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ కైలాష్ పాల్గొన్నారు.



## జోరందుకున్న పంచాయతీ ప్రచారం ఓటర్ల అంతరంగంపై అంతర్మధనం

**బాసర ,డిసెంబర్ 14 ,( ప్రజాజ్యోతి ):** గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది బాసర మండల గ్రామాలలో అన్ని గ్రామ పంచాయతీలలో బరిలో దిగిన అభ్యర్థులు అలుపెరగక ప్రచారం నిర్వహిస్తున్నారు . మూడవ విడత ఎన్నికలకు ఇక మూడు రోజలే మిగలడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి శ్రమిస్తున్నారు. ఎలాగైతే ఓటరు తమ ఖాతాలోకి వస్తారని ఎత్తులు వేస్తున్నారు .ఓటర్ల అంతరంగాన్ని తెలుసుకోవడానికి తమ మద్దతు దారులతో అంతర్మధనం చేస్తున్నారు .వ్యతిరేకత ను సైతం అనుకూలంగా మార్చుకోవాలని తెలిసిన దారులన్నింటిని అన్వేషిస్తున్నారు. కుల సంఘాలను సంప్రదించి వారికి కావాల్సిన తాయిలాలను సమర్పించడానికి సన్నద్ధమవుతున్నారు. ప్రధానంగా మహిళా ఓటర్ల ,యువత మద్దతు కూడగట్టు కోవడానికి కృషి చేస్తున్నారు. ఆచి తూచి మాట్లాడుతూ ఏ ఒక్క ఓటును నిర్లక్ష్యం చేయకుండా జాగ్రతలు తీసుకుంటున్నారు.



### ఊరి బయట ఓట్లపై దృష్టి

ఆయా గ్రామాల నుండి ఉన్నత చదువులు ఉద్యోగరీత్య ఊరి బయట వున్న ఓటర్ల పై అభ్యర్థులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు . ఎవరెవరు ఎక్కడ వున్నారు అని ఆరా తీస్తు వారి సమాచారం సేకరిస్తున్నారు ఎక్కడ స్థిరపడడంతో వారి వివరాలు సేకరించి ఒక రోజు అక్కడే అందరిని కలిగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు .

# ప్రశాంతంగా రెండవ విడత పంచాయతీ పోలింగ్

- కుంటాల,ఓల గ్రామాల పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట బందోబస్తు
- ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే వరకు పోలీస్ ప్రత్యేక నిఘా
- వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి
- అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ



**నిర్మల్, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో రెండవ విడత పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో భాగంగా ఈరోజు కుంటాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంటాల,ఓల, గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్తు, ప్రవేశ%-%నిష్క్రమణ మార్గాలు, బ్యారికేడింగ్, సీసీటీవీ పర్యవేక్షణ, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలను జిల్లా ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అనుకూల వాతావరణం కల్పించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, వికలాంగ ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే పోలింగ్ సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పోలీస్ శాఖ ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే వరకు నిరంతర నిఘా కొనసాగిస్తుందని తెలిపారు. ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీన , ఇన్స్పెక్టర్లు నైలు, సమ్మయ్య, ఎస్ఐ అశోక్, పోలీసు సిబ్బంది, తదితరులు ఉన్నారు.





## ఓటుతో ఆశీర్వదించండి.. పోటీతో అభివృద్ధి చేస్తా

**బాసర డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి ) :** బాసర గ్రామంలో గల 8 వ వార్డు అభ్యర్థి " పుట్టి లక్ష్మి పెద్ద గంగాధర్" ట సిలిండర్ఊ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎనిమిదవ వార్డు ఓటరు మహాశయులను కోరారు. 8వ వార్డులో ప్రచారంలో భాగంగా ప్రజలతో మాట్లాడుతూ ఎనిమిదవ వార్డులో డ్రైనేజీ నిర్మాణం, త్రాగునీటి సమస్యలకు సత్వర పరిష్కారం, పచ్చదనం పరిశుభ్రతకు ఎల్లవేళల కృషి చేస్తానని, వీధి దీపాల ఏర్పాటు , కాలనీలో మౌలిక వసతులు కల్పించడం వంటి అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎనిమిదవ వార్డ్ మెంబర్ అభ్యర్థిగా ప్రచారం సాగుతోంది. ఎనిమిదవ వార్డు మెంబర్గా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## లోకేశ్వరం పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ



**నిర్మల్, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా లోకేశ్వర మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో లోకేశ్వరం పోలింగ్లి కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల సందర్శించి, అక్కడ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రం పరిసరాల్లో శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేలా తీసుకుంటున్న చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బ్యారికేడింగ్, పోలీస్ బందోబస్తు, రూట్ మొబైల్ పాయింట్లు, పోలింగ్ సిబ్బంది సమన్వయం, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చేపట్టాల్సిన చర్యలను జిల్లా ఎస్పీ సమీక్షించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, ఓటర్లు స్వేచ్ఛగా,తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తో పాటు భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీన , ఇన్స్పెక్టర్లు మల్లేష్, సమ్మయ్య, ఎస్సై అశోక్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# గ్రామాల్లో కేసీఆర్ దే హవా

- బీఆర్ఎస్ బలపరచిన అభ్య ర్థులే మెజార్టీ స్థానాల్లో గెలుపు
- గెలిచేది మేమే - వచ్చేది మేమే
- ఉండం గ్రామంలో సర్పంచ్ ఎ న్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**తలమడుగు, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):** తలమడుగు మండలంలోని ఉండం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా బీఆర్ఎస్ పార్టీ బలపరచిన సాకిపెల్లి లక్ష్మీ గజానంద్ కు మ ద్దతుగా ఆదివారం బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ గడప గడప ప్రచారం నిర్వహించారు. ఇం టింటికి వెళ్లి బ్యాట్ గుర్తుకు ఓ టేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అభ్య ర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అని ల్ జాదవ్ మాట్లాడుతూ గ్రా మాలు కేసీఆర్ యాదిలోనే ఉ న్నాయని, ప్రజలంతా గులాబీ పార్టీ అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టే దిశగా అడుగులు వేస్తు న్నారని అన్నారు. ఈ కార్య క్ర మంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏక గ్రీవ సర్పంచ్ కు సన్మానం



**సిరికొండ, డిసెంబర్ 14,(ప్రజా జ్యోతి) :** ఏకగ్రీవ సర్పంచ్ పెందూర్ లక్ష్మ ణ్‌నిడి బి ఎఫ్ ఎ పిసిఆర్ శంకర్, ఢిల్లీకి చెందిన ప్రముఖ న్యాయవాది విక్రం తుభా, సిరి కొండ మండలంలోని రాయి గూడ గ్రామ సర్పంచ్ గా పెందూర్ లక్ష్మణ్ ను గ్రామస్తు లు ఏక గ్రీవంగా ఎన్నుకున్నా రు. ఈ సందర్భంగా నూతనం గా ఏక గ్రీవంగా ఎన్నికైన సర్పం చ్ పెందూర్ లక్ష్మణ్ గని ఆది లాబాద్ జిల్లా కేంద్రంలో తన నివాసం లో కలిసి పులా బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానిం చి అభినందించారు. ఈ కార్య క్రమంలో డిబిఎఫ్ ఎ పి సి ఆర్, హైద్రాబాద్ శంకర్, విక్రమ్ తుబా అడ్వొకేట్ ఢిల్లీ, వినోద్ కుమార్, లక్ష్మణ్, రమే శ్వర్, తదితరులు ఉన్నారు.

# దీపాయిగూడలో ఓటు వేసిన మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):** జైనథ్ మండలంలో సర్పంచ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్ర శాంతంగా కొనసాగింది. ఆది వారం దీపాయిగూడ గ్రామంలో మాజీ మంత్రి జోగు రామన్న తమ ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేం ద్రంలో ఓటు వేశారు.ప్రతి ఒక్క రు తమ ఓటు హక్కును తప్పు ని సరిగా వినియోగించు కోవా లని ఆయన సూచించారు.



# ప్రశాంతంగా సాగిన రెండో విడ త గ్రామ పంచాయతీ ఎన్నికలు

- 8 మండలాలలో 962 సిబ్బం దితో పటిష్ట బందోబస్తు
- ఉదయం 7 గంటల నుండి ఎ న్నికల సరళి పర్యవేక్షణ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీ పోరు ప్రశాంతంగా సాగింది. రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆదివారం ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రశాంతంగా జరిగాయి. పోలింగ్ ప్రారంభమై న సందర్భంగా ఉదయం 7 గం టల నుండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ పోలింగ్ కేం ద్రాలను పరిశీలిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పో లింగ్ కేంద్రాల వద్ద ప్రజలను క్యూలైన్ పద్ధతిని పాటించేలా చూడాలని తెలిపారు. అనవ సరంగా 100 మీటర్లు 200 మీటర్ల లోపు గుమిగూడి ఉం డకుండా పర్య వేక్షించాలన్నా రు. పోలింగ్ కేంద్రాలు లోనికి సెల్ఫోన్లను, వాటర్ బాటిల్స్ ను, ఇంకు బాటిల్లను, అగ్గికి సంబంధించిన వాటిని అనుమ తించకూడదని తెలిపారు. ఓట ర్లు ప్రలోభం కాకుండా ఎలాంటి డబ్బు మద్యం బహుమతులు సరఫరా కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 8 మండలాలకు సంబంధిం చిన ఆరు పోలీస్ స్టేషన్ల కు ప్ర త్యేకంగా ఆరుగురు డిఎస్పిలు అదనపు ఎస్పీ స్థాయి అధికా రులను కేటాయించి పర్యవేక్షిం చడం జరిగిందని తెలిపారు. ఉదయం నుండి జిల్లాలోని జరిగిన రెండవ విడత పంచా యతీ ఎన్నికలలో 8 మండలా ల లోని మావ లా, బట్టిసవర్గం, జందాపూర్, గౌట్పూరి, పిప్పల్ కోటి, కప్పర్ల , తాంసి గ్రామాల పంచాయతీ ఎన్నికల తీరును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరిశీ లించారు.

# అందుగుల పేటలో కాంగ్రెస్ గడపగడపకు ప్రచారం ముమ్మరం

- భారీ మెజార్టీతో అభ్యర్థిని గెలిపించాలంటూ నాయకుల పిలుపు



**మందమర్రి టౌన్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి:** అందుగుల పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యం రమ కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలంటూ పార్టీ నాయకులు గడపగడపకు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందుగుల పేట మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కదారి జీవన్ నేతృత్వం వహించి గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై పార్టీ విధానాలు, అభ్యర్థి లక్ష్యాలను వివరించారు.ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించిన నాయకులు గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి తెలుసుకొని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత ఇచ్చారు. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రజలకు భరోసా కల్పించారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి, పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం. అందుగుల పేటను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లగల నాయకత్వం కాంగ్రెస్ అభ్యర్థికే ఉందని ప్రజలు నమ్ముతున్నారు" అని అన్నారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ, భవిష్యత్‌లో మరింత వేగంగా అభివృద్ధి సాధిస్తామని హామీ ఇచ్చారు.ఈ ప్రచారానికి గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# హుడ్కుళ్ళి గ్రామ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి శేవంతా బాయి రామ్టెంకి ఘనవిజయం

**డిసెంబర్ 14,సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని హుడ్కుళ్ళి గ్రామపంచాయతీ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి శేవంతా బాయ్ శంకర్ రాంటెంకి, ఘన విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి అభ్యర్థి పిప్రే శశికళ కు 288 ఓట్లు రాగ శేవంతా బాయి రామ్ టెంకి కు 534 పడడంతో ప్రత్యర్థి అభ్యర్థి పిప్రే శశికళ పై 246 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. అనంతరం వారు మాట్లాడు తూ..ఈ గెలుపు ప్రజా గెలుపు అని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి



పరచడానికి సిద్ధముగా ఉన్నానని అన్నారు. గ్రామ ప్రజలకు రుణపడి ఉన్నానని,వారి ఆశీర్వాదంతో గెలిచానని,అన్నారు. నాపై విశ్వాసంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని సమస్యలను పరిష్కరించు కుంటూ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ముందు ఉంటానని అన్నారు. గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలతో మమేకమై ఓటర్లకు సహాయం పోలింగ్ కేంద్రాలలో పోలీసుల మానవీయత ప్రశంసనీయం



**మంచిర్యాల ,14,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల ,పెద్దపల్లి జోన్ పరిధిలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలీసుల మానవీయత ప్రశంసనీయంగా నిలిచింది. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులు, మహిళలు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు పోలీసులు సహాయం అందించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతతో పాటు ఓటర్లకు అవసరమైన మార్గనిర్దేశం, భరోసా కల్పిస్తూ చేయూతనందించి వారు సురక్షితంగా ఓటు వినియోగించకునేందుకు పూర్తి సహకారం అందించారు. పోలీసులు ప్రజలతో మమేకమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ కొనసాగేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో పోలీసులు నిరంతరం విధులు నిర్వర్తిస్తూ మానవత్వం ప్రదర్శించారు.

## మద్దికల్‌లో పోతెం సమ్మయ్య గెలుపు ఖాయం



గడపగడపకు ముమ్మర ప్రచారంతో ఉత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు



**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** భీమారం మండలం మద్దికల్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పోతెం సమ్మయ్య గెలుపు ఖాయమనే వాతావరణం నెలకొంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మద్దికల్‌లో గడపగడపకు ముమ్మరంగా ప్రచారం కొనసాగుతోంది. గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది.మద్దికల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సంఘీ సంతోష్ నేతృత్వంలో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, గతంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమని సంఘీ సంతోష్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన, పారదర్శకతతో కూడిన గ్రామ పరిపాలనను అందించేందుకు పోతెం సమ్మయ్య కృషి చేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మమేకమై సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీలు ఇస్తున్నారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, ఉపాధి అవకాశాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధే తమ ప్రథమ లక్ష్యమని అభ్యర్థి పోతెం సమ్మయ్య తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం పోరాడుతానని ఆయన హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ పాలనలోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని, మళ్లీ అదే స్ఫూర్తితో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో మద్దికల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పోతెం సమ్మయ్య గెలుపు ఖాయమని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి యాకూబ్ మైనారిటీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు, తొగరి నరేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## సోషల్ మీడియా ద్వారా ఇరు వర్గాల మధ్య చిచ్చుపెట్టేలా పో స్ట్ పెట్టిన వ్యక్తి పై కేసు

**ఇంద్రవెల్లి మండలంలో ఘట న, పోలీస్ స్టేషన్ లో సుమోటో కేసు**

**రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారి పై చర్యలు**

**ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న**

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):** సోషల్ మీడియాలో ఇరు వర్గా లను రెచ్చగొట్టేలా వాట్సాప్ లో స్టేటస్ పెట్టుకుని ఒక వర్గాని కి మద్దతుగా పోస్ట్ పెట్టిన బోడి కే దళితానంద్ అనే వ్యక్తి పై సు మోటో కేసు నమోదు చేయడం జరిగిందని ఇంద్రవెల్లి ఎస్సై ఈ సాయన్న తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పో స్టులు పెట్టిన వారిపై కఠిన చ ర్యలు తప్పవని హెచ్చరించా రు. జిల్లా పోలీస్ యంత్రాంగం ద్వారా ప్రత్యేకంగా సోషల్ మీ డియా ను గమనించేందుకు బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇరు వర్గాలను రెచ్చగొట్టేలా శాంతి భద్రతల సమస్యలు తలెత్తేలా ప్రవర్తించిన వారిపై పోలీసు చ ర్యలు తప్పవని హెచ్చరించా రు.






## ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

**ఎలక్షన్ కౌంటింగ్ ప్రక్రియను కమాండ్ కంట్రోల్ ద్వారా వీక్షిస్తున్న జిల్లా ఎస్పీ**

**నిర్మల్, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శకంగా కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీసు బందోబస్తు,వంటి అంశాలపై అధికారులకు ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని కౌంటింగ్ కేంద్రాల నుంచి వస్తున్న సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమీక్షిస్తూ, అవసరమైన చోట అదనపు బలగాలను మోహరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఎన్నికల నియమావళి ఉల్లం ఘించిన 15 మందిపై కేసు

**మావల, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 నేపథ్యంలో అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తనా నియ మావళిని ఉల్లంఘించిన ఘట నపై మావల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు మావ ల సీఐ కర్ర స్వామి తెలిపారు. వివరాల్లోకి వెళితే, గత13న ఉదయం 11:30 గంటల స మయంలో మావల పోలీస్ స్టే షన్‌కు చెందిన ఎస్సై కె. రాజశే ఖర్ రెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో భాగంగా సె క్టార్ పట్రోలింగ్ అధికారిగా మా వల మండలంలో విధులు ని ర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మావల గ్రామంలోని ఉస్కెం ర ఘుపతి ఇంటి వద్ద కొంతమం ది వ్యక్తులు గుమిగూడినట్లు గుర్తించారు. ఇది ఎన్నికల ప్రవ ర్తనా నియమావళికి విరుద్ధంగా ఉండటంతో పోలీస్ పార్టీని గ మనించిన వారు అక్కడి నుం చి పారిపోయారు. తదుపరి ఎస్సై రాజశేఖర్ రెడ్డి మావల పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యా దు చేయగా, కేసు నమోదు చే సి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ కర్ర స్వామి తెలిపారు. ఎ న్నికల సమయంలో శాంతి భ ద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎన్నిక ల ప్రవర్తనా నియమావళిని ప్ర తి ఒక్కరూ తప్పనిసరిగా పా టించాలని సూచించారు.

## రాచాపూర్ సర్పంచ్ ఉప సర్పంచ్‌కు సన్మానం



**లక్ష్మణ చాంద, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) :** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో మండలంలోని రాచాపూర్ గ్రామానికి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన బూసి మహేష్, మరియు ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఊపిరి పోశెట్టిని నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ శాతం గంగారాం, ఆత్మ డైరెక్టర్ ఠాకూర్ కిరణ్ వారి చిన్ననాటి మిత్రులు ఆదివారం రోజున వారి నివాసంలో కలిసి సర్పంచును, ఉప సర్పంచ్ ను శాలువా తో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దకర్మ కార్యక్రమము



**వాంకిడి, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి ):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని ఖిరిడి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం 11 గంటలకు స్వర్గీయ బైరగోని నారాయణ గౌడ్ 11 రోజుల పెద్దకర్మ నిర్వహణ సకల బంధుమిత్రులు హాజరై తన ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబ సభ్యులు కోరారు

## తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పి.ఎ ను కలిసిన మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం కార్మికులు



**మంచిర్యాల ,14,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు దేవి సత్యం సూచన మేరకు ఆదివారం ఉదయం ఆరు గంటలకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు పి.ఎ గా ఉన్న శ్రీధర్ ను మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం తరపున కలిసి వారి గోడును చెప్పుకున్నారు . ఎమ్మెల్యే పి.ఎ శ్రీధర్ చాలా సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే గారు ఈ నెల 25 తారీకు వస్తారని, సార్ రాగానే మీ విషయాన్ని చెప్పి మీ సమస్య అయ్యేలా చూస్తానని మాట ఇచ్చారని కార్మికులు తెలిపారు . కావున కార్మికులు ఎవరూ ఆందోళన చెందకుండా,అలాగే అపోహ పడకుండా ధైర్యం గా ఉండాలని , అలాగే కార్మికులను తప్పు దోవ పట్టించే ఏ సంఘం మాట వినకూడదని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం వాళ్ళు విజ్ఞప్తి చేశారు . ముఖ్యంగామనికగా ఒక విషయాన్ని కూడా గమనించాలని, ఇతరులు అనగా వేరే వాళ్ళు చేసిన పనినీ తామే చేశామని పేపర్ లో ఫోటో దిగే వారి సంఘాన్ని నమ్మిస్తే మోసపోవద్దని కార్మికులకు తెలియజేస్తున్నామన్నారు .కార్మికుల శ్రేయస్సు కోసం ఎల్లవేళలా పాటు పడే సంఘమే మన తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అని ,మాకు వెన్నటే ఉంటూ మాకు సహకరించిన అధ్యక్షుడు దేవి సత్యం, రామగిరి భానేష్,సుధమల్ల అశోక్ తేజ,మాడుగుల నవీన్, కొగిలా శ్రీను,దాసరి సుమన్,మోహన్ సత్యం,అవునూరి గోపాల్,చిట్యాల శంకరయ్య తదితరులకు మా కార్మికుల తరుపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు . అలాగే మన పని గురించి మాట్లాడటం అందరూ మరిచిపోయారు కానీ మంచిర్యాల యూనియన్ తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఒక్కటే మన కోసం ముందుకు వచ్చిందని, వీళ్ళు చేసిన పనినీ కూడా మేమే చేశాం అని చెప్పుకునే సంఘాలు ఉన్నాయి కాబట్టి అలాంటి వాళ్ళ మాటలు విని కార్మికులు ఐక్యత కోల్పోతున్నామని, తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం మన కోసం ముందుకు వచ్చి మాట్లాడుతుంటే మన కార్మికులు మాత్రం పూర్తిగా రావడం లేదని, మన పని కోసం మనమే రాకుంటే ఎలా అని, మనం ఎవరికి కో భయపడి రాకపోతే నష్ట పోయేది మనమే అనేది గుర్తు పెట్టుకోవాలని, గత విషయాలు అన్ని మన అందరి గురించే కాబట్టి అందరూ రావాలని మనవి చేశారు .

# నిత్యవసర సరుకుల పంపిణీ

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 14( ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక సూపర్ బజార్ సెంటర్ వద్ద గోదావరిఖని వాస్తవ్యులు మీసాల సతీష్ కుమార్ దంపతులు, మిత్రబృందం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. తన సోదరుడు మీసాల కళ్యాణ్ కుమార్ పుట్టినరోజు పురస్కరించుకొని, పట్టణంలోని నిరుపేద లైన ఐదు కుటుంబాలకు సుమారు రూ.15 వేల విలువైన నిత్యవసర సరుకులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని రామకృష్ణాపూర్ పట్టణంలోని మూగజీవాల సంరక్షణ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు బాపూరావు, సోను బాయ్ దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు. నిరుపేద కుటుంబాలకు అవసరమైన బియ్యం, కూరగాయలు తదితర నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన తన సోదరుని స్నేహితులు కేశవరపు సత్యవెంకట్, నిమ్మల సంతోష్ రెడ్డి, హర్షరెడ్డి యాలంగిరి,



మేడిపల్లి రోహిత్ రెడ్డి, మీసాల కళ్యాణ్ కుమార్, మీసాల సతీష్ కుమార్‌లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నెల నిరుపేదలకు ఈ విధంగా సహాయం అందిస్తున్న మీసాల సతీష్ కుమార్ (సోను బాయ్)ను స్థానికులు శాలువాతో సన్మానించారు. అనంతరం తన సోదరుడు మీసాల కళ్యాణ్ కుమార్ (మోను) పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## వావుదం గ్రామ అభివృద్ధే నా లక్ష్యం: కోరేంగ జుగది రావు

**ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ మండలంలోని వావుదం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కోరేంగ జుగది రావు గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో ఎన్నికల్లో విజయం సాధిస్తానన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన ఆయన తన ఎన్నికల గుర్తు కత్తెరకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో రహదారులు, తాగునీటి



సౌకర్యం, శానిటేషన్, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని ఆమె హామీ ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ తక్షణ చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు నెం.2 గుర్తుపై విశ్వాసంతో ఓటు వేసి గెలిపిస్తే, నిరంతరం గ్రామంలోనే ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని సేవల రూపంలో తిరిగి చెల్లిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి తన సేవలను అంకితం చేస్తానని ఆయన పునరుద్ఘాటించడంతో గ్రామంలో ఎన్నికలపై ఆసక్తి నెలకొంది.

## ఆదిల్‌పేట్‌లో బీఆర్ఎస్ జోరు గుర్రం శ్రీనివాస్ గౌడ్‌కు భారీ మెజార్టీ కోరుతూ ఇంటింటా ప్రచారం

**మందమర్రి టౌన్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి:** ఆదిల్‌పేట్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్రం శ్రీనివాస్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గ్రామంలో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా అనుభవజ్ఞుడైన నాయకుడికి అవకాశం ఇవ్వాలని పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజలను కోరుతున్నారు. గుర్రం శ్రీనివాస్ గౌడ్‌కు రాజకీయ అనుభవం పుష్కలంగా ఉంది. 2006లో స్వతంత్ర అభ్యర్థిగా ఎంపీటీసీగా గెలిచి గ్రామం, మండల స్థాయిలో పలు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారు. ప్రజల అవసరాలను దగ్గరుండి తెలుసుకుని పరిష్కరించే నాయకుడిగా గుర్తింపు పొందారు. విద్య, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనలో కీలక పాత్ర పోషించారు. అలాగే 2019లో మందమర్రి మండలం ఎంపీపీగా ఆయన సతీమణి గుర్రం మంగ ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికై, గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించారు. సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేసి, గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చినందుకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది. ఈ నేపథ్యంతో ఆదిల్‌పేట్ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు గుర్రం శ్రీనివాస్ గౌడ్‌కే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు పిలుపునిస్తున్నారు. అనుభవం, సేవా భావన కలసిన నాయకత్వంతో గ్రామానికి మరిన్ని అభివృద్ధి పనులు తీసుకురావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు



# నవేగావ్ గ్రామ సర్పంచ్ గా నార్గె వార్ రాజు

**ప్రత్యర్థి అభ్యర్థి ఎల్ములే శంకర్ పై 122 ఓట్ల మెజార్టీతో గెలుపు**



**డిసెంబర్ 14,సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని నవేగావ్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా నార్గేవార్ రాజు, గ్రామం నుండి ముగ్గురు సర్పంచ్ గా పోటీ చేయగా లోఖండే సునీల్ కు 55 ఓట్లు రాగ, ఎల్ములే శంకర్ కు 170, నార్గేవార్ రాజుకు293 వచ్చాయి, సమీప ప్రత్యర్థి అభ్యర్థి ఎల్ములే శంకర్ పై 122 ఓట్ల మెజార్టీతో నార్గేవార్ రాజు గెలుపొందారు. నార్గేవార్ రాజు మాట్లాడుతూ..ఈ గెలుపు ప్రజా గెలుపు అని అన్నారు. నిత్యం పేదలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి సిద్ధముగా ఉన్నానని అన్నారు. గ్రామ ప్రజలకు రుణపడి ఉన్నానని,వారి ఆశీర్వాదంతో గెలిచానని,గతంలో కూడా ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని నా మంచితనం నా సేవలను గుర్తించి మరొక్క సరి సేవ చేయడానికి అవకాశం కల్పించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయనని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని సమస్యలను పరిష్కరించు కుంటూ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ముందు ఉంటానని అన్నారు గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు

దాదాపు 66 మంది పై ఇప్పటి వరకు కేసులు నమోదు చేయ బడ్డాయని అన్నారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా అ మలు చేయాలని ఉల్లంఘనా లకు పాల్పడిన వారిపై చర్య లు తప్పవని హెచ్చరించారు. ఉదయం నుండి ప్రారంభమైన ఎన్నికలు ప్రశాంతంగా ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతిభద్ర సమస్యలు తలెత్తకుండా ఎన్ని కల పోలింగ్ ప్రక్రియ పూర్తయి నట్లు తెలిపారు. 8 మండలా లకు ఉన్న ఆరు పోలీస్ స్టేషన్ లలో భీంపూర్ 1, రూరల్ 8, మావలా 2, తాంసి 3, బేల 4, జైనథ్ లో 9 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. భీంపూర్ మండలం (1 కేసు),భీంపూర్ మండలం గుం జాల గ్రామం లో సర్పంచ్ అభ్య ర్థి రామేశ్వర్ కు మద్దతుగా అ తని అనుచరుడు ఆత్రం గంగా రం మద్యం బాటిల్లు పంచు తుండగా లభ్యమైనట్టు ఫిర్యా దుతో ఇద్దరిపై భీంపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు. ఆది లాబాద్ రూరల్ మండలం (8 కేసులు నమోదు), యాపల గూడ గ్రామం నందు మూడు కేసులు నమోదు కాగా అందు లో రెండు మద్యం పంచుతున్న కేసులు, ఇంకొకటి ఎన్నికల కో డ్ ఉల్లంఘన కేసు, రామయి గ్రామం లో మద్యం పంచు తు న్నట్టు కేసు నమోదు. లాండ సాంగ్వి గ్రామం లో ఓటర్లను ప్రభావితం చేసేలా నగదు డ బ్బు పంచుతున్నప్పుడు కేసు నమోదు అయిందని తెలిపా రు. తంతోలి, చాందా, అంకోలి గ్రామాల లో 100 మీటర్ల లోపు ఎన్నికలు జరుగు సమయంలో కోడ్ ఉల్లంఘన పై మూడు కే సుల నమోదు అయినట్లు తెలి పారు. మావల మండలం (2 కేసులు),బట్టి సావర్గం గ్రామం నందు గత రాత్రి తన అభ్యర్థికి అనుగుణంగా ప్రజలకు డబ్బు తో ప్రలోభం పెడుతూ ఉన్న ఆంధ్ర వినోద్ పై ఒక కేసు న మోదు చేసి 3000 నగదు స్వా ధీనం చేసుకున్నట్లు తెలిపారు. మావల గ్రామ పంచాయతీ ప రిధిలో ఎన్నికల కోడ్ ఉన్న స మయంలో రఘుపతి 15 మం ది వ్యక్తులతో సమావేశం ఏర్పా టు చేయగా అతనిపై మరియు మిగిలిన 14 మందిపై మావల పోలీస్ స్టేషన్లో ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు నమోదు చే యడం జరిగిందని తెలిపారు. తాంసి మండలం (మూడు కేసులు), గోట్కూరి గ్రామంలో వార్డు మెంబర్ కి అనుకూలం గా మద్యం పంచుతూ లింగన్న అనే వ్యక్తి పై కేసు నమోదు అ యిందని తన వద్ద నుండి రెం డు ఫుల్ బాటిల్స్ 30 కల్లు ప్యాకెట్లను స్వాధీనం చేసుకు న్నారు. కప్పర్ల గ్రామం నందు ఈరోజు ఉదయం ఓటర్లను ప్ర భావితం చేసేందుకు వండిన ఆహార పదార్థం ఇచ్చిన ముగ్గు రిపై కేసు నమోదు అయింద న్నారు.తాంసి గ్రామం లో ఆది వారం ఉదయం ఓటర్లను ప్ర భావితం చేసేలా అల్పాహారం అందజేసినందుకు గాను ఒకరి పై కేసు నమోదు చేయడ జరి గిందని తెలిపారు. జైనథ్ మం డలం (9 కేసులు నమోదు) జైనథ్, దీపాయిగూడ, అనంత పూర్, కాపిరి గ్రామాలలో ఎ న్నికల కోడ్ నియమ నిబంధ నలు అమలులో ఉన్నప్పుడు వాటిని ఉల్లంఘించి నందుకు గాను బ్యాలెట్ పేపర్లను పంచు తున్నటువంటి నలుగురిపై కే సు నమోదు చేయడం జరిగిం దన్నారు. జైనత్ మండల కేం ద్రంలో 100 మీటర్ల లోపు గు మ్మిగూడి ఉన్నటువంటి 20 మందిపై కేసు నమోదు చేయ డం జరిగిందని అన్నారు. లక్ష్మీ పూర్ గ్రామపంచాయతీ పరి ధిలో ఓటర్లను ప్రలోభపెట్టేలా వండిన అన్నాన్ని పంచుతున్న టువంటి స్వామి అనే వార్డు మెంబర్ పై కేసు నమోదు చే యడం జరిగిందని తెలిపారు. తర్నం గ్రామపంచాయతీలో ఎన్నికల విధులలో ఉన్నటు వంటి ఏఎస్ఐ తో వాగ్వాదా నికి దిగిన ఏజెంట్ పై కేసు న మోదు చేయడం జరిగిందని తెలిపారు. లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గత రా త్రి ఇద్దరిపై వార్డ్ మెంబర్ కి అనుకూలంగా మద్యం పంచు తున్నటువంటి వారిపై కేసు న మోదు చేయడం జరిగిందన్నా రు. లక్ష్మీపూర్ గ్రామపంచా యతీ పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మద్యా న్ని ఎక్కువ ధరకు అమ్ముతు న్న ఒక వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపా రు.

**బేల మండలం (4 కేసులు)**

బేల మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థికి అనుకూ లంగా ఫుట్బాల్ కిట్స్ పంచు తున్న 5 ( సర్పంచ్ అభ్యర్థి భ ర్త) గురు పై కేసు నమోదు చే యడం జరిగిందన్నారు. చెప్రల గ్రామపంచాయతీ పరిధిలో స ర్పంచ్ అభ్యర్థికి అనుగుణంగా మద్యం పంచుతున్నటువంటి ఇద్దరిపై కేసు నమోదు చేసి 12 బీర్ బాటిల్లను స్వాధీనం చేసు కోవడం జరిగిందన్నారు. బేల మండల కేంద్రంలో 100 మీటర్ల పరిధిలోపల గుమ్మిగూడి ఉండ కు అని చెప్పిన పోలీసులకు వి ధులకు ఆటంకపరిచిన ఇద్దరి పై కేసు నమోదు చేయడం జరి గిందన్నారు. పలైతాండ గ్రామం లో 100 మీటర్ల లోను ఎన్నికల నియమావళికి విరుద్ధంగా గు మిగూడి ఉంటూ ప్రజలతో మా ట్లాడుతూ పోలీసు విధులకు ఆటంకపరచిన ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు.

# బాబాపూర్ గ్రామ అభివృద్ధే లక్ష్యం: సర్పంచ్ అభ్యర్థి కావల్కర సుభాష్



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా కావల్కర సుభాష్ బరిలో నిలిచారు. ప్రజా సేవే లక్ష్యంగా ఎన్నికల రంగంలోకి దిగినట్లు ఆయన తెలిపారు. పంచాయితీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా, భారత రాజ్యాంగ నియమావళిని అనుసరిస్తూ గ్రామ ప్రజల ఆశయాలు, విలువలతో కూడిన పాలన అందిస్తానని సుభాష్ హామీ ఇచ్చారు. నిస్వార్థ సేవకులుగా గ్రామ ప్రజలే పాలకులుగా భావించి పనిచేస్తామని పేర్కొన్నారు. గ్రామపంచాయతీకి సంబంధించిన ప్రతి సమస్యపై దృష్టి సారించి, ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ సమగ్ర గ్రామాభివృద్ధి సాధించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇంటింటికి, గడపగడపకు, ప్రతి వాడవాడకు వెళ్లి ఓటర్లను కలిసి తమ ప్రణాళికలను వివరించనున్నట్లు చెప్పారు. గ్రామ ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక అవకాశం ఇస్తే అభివృద్ధే ధ్యేయంగా నిజాయితీతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

# రాజంపేట సర్పంచ్ అభ్యర్థి మడవి శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి: ఆవిడపు ప్రణయ్ కుమార్

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి:** రాజంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మడవి శ్రీనివాస్‌ను ఫుట్‌బాల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ పిలుపునిచ్చారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన మడవి శ్రీనివాస్ ప్రజల మనిషిగా స్థానిక సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ అభ్యర్థితో కలిసి పర్యటిస్తూ ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆవిడపు ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ మడవి శ్రీనివాస్ గెలిస్తే రాజంపేట గ్రామ అభివృద్ధికి తనవంతు సాయశక్తుల కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. సర్పంచ్ అభ్యర్థి మడవి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజంపేట ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజల ఆదరణతో గెలిస్తే అహర్నిశలు గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గెలిచిన వెంటనే స్మశాన వాటిక పనులు పూర్తి చేయడంతో పాటు డ్రైనేజీలు, అసంపూర్ణంగా ఉన్న రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

